అశ్లీల చిత్రాలకు కేంద్ర బిందువుగా సోషల్ మీడియా : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - విశాఖ : సోషల్ మీడియా వేదికగా, యువతే లక్ష్యంగా ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, ట్విట్టర్ అశ్లీల చిత్రాలకు కేంద్ర బిందువుగా మారిపోయాయని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ విశాఖ జిల్లా కన్వీనర్ వై.రాంబాబు, కో కన్వీనర్ కె.అచ్యుత్‌రావు అన్నారు. విశాఖలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వీటి వల్ల యువత తప్పు ద్రోవ పట్టి, వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఈ అశ్లీల చిత్రాలు నిత్యం చూడటం వలన వయస్సుతో సంబంధం లేకుండా మహిళలు, అమ్మాయిలపై అత్యాచారాలు, దాడులు నిత్యం ఏదో ఒక చోట జరుగుతున్నాయని అన్నారు. వీటిపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆన్‌లైన్‌లో రమ్మీ, ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ వలన అత్యధికంగా యువకులు మోసపోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి యువతను ప్రగతి పథంలో ముందుకు నడిపించాలని కోరారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : సోషల్ మీడియా వేదికగా యువతే లక్ష్యంగా ఫేస్ బుక్, ఇన్స్టా గ్రామ్, ట్విట్టర్‌లో జరుగుతున్న బూతు పురాణాలు, ఆన్లైన్ మోసాలను నియంత్రించాలనీ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేములకన్న బాబు, వియ్యపు రాజు కోరారు. మంగళవారం స్థానిక కోడి గంటి గోవిందరావు భవన్ లో వారు మీడియా తో మాట్లాడుతూ సోషల్ మీడియా లో రోజు రోజుకి అన్ లైన్ మోసాలు పెరుగుతున్నాయనీ ఫేస్ బుక్, ఇన్స్ట గ్రామ్, ట్విట్టర్‌లు, అశ్లీలత, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతు న్నాయని, ఫేస్ బుక్ బూతు బుక్ గా తయారైందని

అమాయక యువతకు వల వేసి యువతను ప్రెడదోవ పట్టిస్తున్నారు అని అన్నారు. ఫోన్ ఓపెన్ చేస్తే చాలు బూతు వీడియోలు, యాడ్ లు అశ్లీలచిత్రాలు దర్శనం ఇస్తూ యువతను మభ్య పెడుతున్నారని నియంత్రించ వలసిన ప్రభుత్వాలు కళ్ళు ఉండి లేని విధంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. సోషల్ మీడియా ద్వారా యువతను టార్గెట్‌గా చేసుకుని కొన్ని యాప్‌ల నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారని అటువంటి వాటిని ప్రభుత్వం తక్షణమే నియంత్రించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పెరుగుపోతున్న అశ్లీలత కు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, ఆనంద్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ వేదికగా జీ 20 సమ్మిట్

- విశాఖ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేలా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ వేదిక జి 20 సమ్మిట్ నిర్వహిస్తున్నామని, విశాఖ కీర్తనని ప్రపంచ దేశాలకు చాటిచెప్పాలా ఏర్పాట్లు చేస్తున్నామని విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. మంగళవారం సాయంత్రం ఏయూ కాన్వకేషన్ హాల్లో నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఈనెల 28 నుంచి 30 వరకు విశాఖ వేదికగా జి 20 సమావేశాలు జరగనున్నాయన్నారు. సమావేశాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఈ సమావేశాల్లో 40 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. సమావేశాలకు వస్తున్న విదేశీ ప్రతినిధులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసాం అన్నారు. విదేశాలు నుంచి వస్తున్న ప్రతినిధులకు మన సంప్రదాయాలు ప్రకారం స్వాగతం పలుకుతాం అన్నారు. విదేశీ ప్రతినిధుల సమావేశం లో సీఎం జగన్మోహన్ రెడ్డి పాల్గొంటారని, జి 20 సమావేశాలు నేపద్యంలో 100 కోట్ల తో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దామన్నారు.

సీపీ శ్రీకాంత్ మాట్లాడుతూ జి 20 సమావేశాలకు 2 వేలు మంది పోలీసులు తో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం అని, విదేశీ ప్రతినిధులు ఉన్న చోట ప్రత్యేక భద్రత చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. జి 20 సమావేశాలు నేపథ్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం అని, విశాఖ వాసులు సమావేశాలు జరిగే సమయంలో పోలీసులకు సహకరించాలన్నారు. జీవీఎంసీ కమీషనర్ రాజా బాబు మాట్లాడుతూ జీవీఎంసీ నుంచి జి-20 సమావేశాలకు అన్ని ఏర్పాట్లు చేసామని, వచ్చే ప్రతినిధులకు బస, రవాణా, భోజన ఏర్పాట్లు ఎలాంటి లోపాలు లేకుండా చూస్తున్నామన్నారు. జీ 20 సందర్భంగా నగరంలో సుందరీకరణ పనులు విశాఖలో శాశ్వత అభివృద్ధిని చూపించేలా చేస్తున్నామన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రలలో మౌలిక సదుపాయలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర - పాడేరు : స్థానిక పాడేరు ఎస్ఎఫ్ఐ కార్యలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.చిన్నారావు మాట్లాడుతూ విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో 15వ తేది నుండి జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రంలో మంచినీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయలు కల్పించాలని, డిమాండ్ చేశారు. అదే విధంగా అన్ని పరిక్ష కేంద్రంలో మాస్ కాఫింగ్ జరగకుండా ఏజెన్సిలో ఉన్న స్థానిక అధికారులు బద్యత వహించాలని మాస్ కాఫింగ్ జరగడం వలన కాలేజిలకు రిజలట్స్ పెరుగుతుందని, విద్యార్థులకు ఉపయెకరం లేదనీ ఎందుకంటే భవిష్యత్‌లో విద్యార్థులు పై అర్హత పరిక్షలకు ఉత్తీర్ణత సాధించలేక పోతున్నారని అన్నారు. అందుకు మాస్ కాఫింగ్ జరగకుండా పరీక్షలు నిర్వహించాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి.వరహాలు, బి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉషోదయ విద్యాసంస్థల్లో మహిళలకు ఉచిత యోగా శిక్షణ

విశాలాంధ్ర - చోడవరం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగళ వారం నుండి మూడు రోజుల పాటు మహిళలకు ఉచిత యోగా శిక్షణ, అవగాహన తరగతులు నిర్వహి స్తున్నట్లు యోగా గురువు పుల్లేటీ సతీష్ తెలిపారు. అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహణలో యోగ గురువు పుల్లేటి సతీష్ ఆధ్వర్యంలో పతంజలి యోగ శిక్షణ కేంద్రం ఉషోదయ విద్యాసంస్థల నందు స్త్రీలకు ఉచిత యోగ అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తామని జిల్లా క్రీడా అధికారి నగిరెడ్డి సూర్యరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జగ్రిపోతుల రమణాజీ టేబుల్ టెన్నిస్ కోచ్ అచ్యుత్ కుమార్ జిల్లా యూత్ సర్వీస్ మేనేజర్ నూకరాజు పాల్గొన్నారు.

ఘనంగా పరదేశిమాంబ అమ్మవారి పండగ

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ మండలం భరణికంలో శ్రీ పరదేశి మాంబ అమ్మవారి పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రారంభ మయ్యాయి. భక్తులు అమ్మవారికి కానుకలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అట్టా సన్యాసప్పారావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, పార్టీ నాయకులు బొండా తాతారావు, రొంగలి గోపాలకృష్ణ, దాట్ల గణేష్‌రాజు, గొర్లి కనకారావు, బొండా సన్నిదేముడు, పెదిశెట్టి రామారావు, పెదిశెట్టి సత్యారావు, బొండా అప్పారావు మాస్టారు, జాజుల చిన్నారావు, డిఎమ్‌ఎల్ నాయుడు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదం స్వీకరించారు.

గ్రామకంఠ ఆస్థులకు ధృవపత్రాలు : డీపీఓ

విశాలాంధ్ర - అచ్యుతాపురం : జగనన్న సాస్వత భూ హక్కు పథకం ద్వారా గ్రామకంఠం ఆస్థులకు ప్రోపర్టీ కార్డు అందివ్వనున్నట్లు జిల్లా పంచాయితీ అధి కారిణి శిరీష తెలిపారు. మంగళవారం ఖాజీపాలెం, తిమ్మ రాజుపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర భూ సర్వే కార్య క్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమిత్వ అనే పథకం ద్వారా గ్రామ కంఠంలో ఉన్న ఆస్థులకు పొడవు వెడల్పులు కొలతలు వేసి, హద్దులు పోల్చి, హక్కు దారులకు ప్రోపర్టీ పార్సల్ నెంబర్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అలాగే గ్రామాల్లో నిత్యం పారిశుధ్యంతో, పరిసరాలు పరి శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పంచాయితీ అధికారులకు సూ చించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అమ్మాజీ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

కామ్రేడ్ కానూరి సూర్యనారాయణ మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర - విశాఖ : గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం మరణించిన సీపీఐ సీనియర్ నాయకులు కానూరు సూర్యనారాయణ (85) మృతి పట్ల సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, సీపీఐ నాయకులు అల్లు బాబురావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానూరి సూర్యనారాయణ నిబద్ధత కలిగిన పార్టీ సభ్యుడుగా వివిధ బాధ్యత నిర్వహించారన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుంప శ్రీనివాసరావు, కానూరి రాంబాబు, మోర అప్పలరాజు, మాఊరి వీర్రాజు, నూలు ఆదినారాయణ, జల్లి సూర్యనారాయణ, పెంటపిల్లి బాబురావు, అల్లం గోవింద పాల్గొని, ప్రగాఢ సంతాపం తెలిపారు.

తగరపువలస : గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం నాడు మరణించిన సీపీఐ సీనియర్ నాయకులు కానూరి సూర్యనారాయణ వయసు 85 సంవత్సరాలు మృతిపట్ల భీమిలి ఏరియా కార్యదర్శి దుంప శ్రీనివాసరావు మాట్లాడుతూ కానూరు సూర్యనారాయణ పార్టీ సభ్యుడిగా వివిధ బాధ్యతలు నిర్వహించారు భౌతికంగా లేకపోయినా పార్టీకి ఆయన చేసిన సేవలు మరువ లేవన్నారు, సీనియర్ నాయకులు అల్లు బాబురావు, కానూరు రాంబాబు, మోర అప్పలరాజు, మా ఊరి వీర్రాజు, నూలు ఆదినారాయణ, పెంట పిల్లి బాబురావు, మంగ శివప్రసాద్, జల్లి సూర్యనారాయణ తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

సుందరపు సేవలు మరువరానివి

విశాలాంధ్ర - కె. కోటపాడు : పాడి రైతులకు సుందరపు సత్యనారాయణ చేసిన సేవలు మరువరానివని చౌడువాడ గ్రామ సర్పంచి దాడి ఎరుకు నాయుడు. వైయస్ ఆర్సీపీ. మండల నాయకులు దాట్ల శివాజీ రాజు అన్నారు. మండలంలోని చౌడువాడ గ్రామంలో విశాఖ డైరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్ నివాసం వద్ద మంగళ వారము గ్రామంలో తన తండ్రి సుందరపు సత్యనారాయణ 11వ వర్ధంతి సభను ఏర్పాటు చేశారు. సత్యనారాయణ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన జ్ఞాపకార్థంగా ప్రతి ఏడాది అందించినట్లే ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే 120 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏటికూరి రాజేష్. పాలసొసైటి అధ్యక్షులు కుమార్ వెంకటరమణ. మాజీ షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ రాజి శ్రీనివాసరావు. మాజీ పిఎసిఎస్. అధ్యక్షులు రాజి మోది నాయుడు. పాల సొసైటీ మాజీ ప్రెసిడెంట్ కుమార ఎర్రి నాయుడు. వార్డు మెంబరు తనకల పట్టాలు. రాజి అప్పలనాయుడు. బల్క్ కూలింగ్ సెంటర్ సూపర్వైజర్లు. పాల సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

భూముల రీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - ఏఎస్ఆర్ జిల్లా : నాణ్యవంతంగా భూముల రీ సర్వే నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సబ్‌కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, తాహశీల్దారులతో భూముల రీసర్వేపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపై రెవెన్యూ అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. భూ వివాదాలు లేకుండా మ్యుటేషన్లు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. డిపిఎస్ సర్వే బృందాలతో మాట్లాడి సర్వే పనులు త్వరతగతని పూర్తి చేయాలని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో పాడేరు ఐటిడి ఏపిఓ రోణంకి గోపాల క్రిష్ణ, రంపచోడవరం ఐటిడి ఏపిఓ సూరజ్ గనోరే, పాడేరు సబ్ కలెక్టర్ వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టరు శ్రీవాత్సవ, సర్వే ఎడి వై.మోహనరావు తాహశీల్దారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

నాసిరకం నిర్మాణాలతో అభివృద్ధికి తూట్లు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా సచివాలయం, రైతు భరోసా కేంద్ర0 భవన నిర్మాణంలో నాసిరకంగా నిర్మాణాలు కాంట్రాక్టర్లు చేపట్టడం తో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి ఆశయానికి తూట్లు పడుతున్నాయని మండలంలోని కొర్ర పంచాయతీ సర్పంచ్ అర్జున్, ఎంపీటీసీ సభ్యురాలు గుజ్జలి. జయలు ఆరోపించారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమ పంచాయతీలోని 40 లక్షలతో సచివాలయం భవన నిర్మాణానికి, 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ రెండు భవనాల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలు లేకుండా కాంట్రాక్టర్ నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్లు వారి ఇష్టానుసారంగా నాణ్యత ప్రమా ణాలు పాటించకుండా భవనాలను నాసిరకంగా నిర్మాణాలు చేపడుతున్నారని వారు చెప్పారు. తక్షణమే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి. కాంట్రాక్టపై, ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

ఎన్నికల విధులకు గైర్హాజరైన కార్యదర్శిపై ఫిర్యాదు

విశాలాంధ్ర - హుకుంపేట : హుకుంపేట మండల కేంద్ర సెక్రటరీపై పట్టభద్ర పోలింగ్ సమయంలో విధులకు రాకుండా గైహాజరైన విషయంపై స్థానిక తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో వెంకటరావులు మంగళవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ 13వ తేదిన మండల కేంద్రంలో నిర్వహించిన పోలింగ్ లో కనీస సౌకర్యాలు, పరిశుధ్య పనులు నిర్వహించకుండా, ఓటర్లు ఇబ్బంది లకు పడకుండా చూడాల్సిన పంచాయతీ సెక్రటరీ కే త్రినాథ్ విధులకు రాకుండా ఎంపీడీవో ఫోన్ చేసిన స్పందించకపోవటంతో కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు వారు తెలిపారు. మండల కేంద్రంలో విధులు నిర్వహించే సెక్రటరీ రెండు పోలింగ్ కేంద్రాలకు రాకపోవటంతో పలు ఇబ్బందులు పడ్డామని వారు పేర్కొన్నారు.

టిడ్కో గృహాలను సీపీఐ సభ్యుల బృందం పరిశీలన

విశాలాంధ్ర - మల్కాపురం : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఉన్న అచ్చి నాయుడు తోటలో సుమారు నాలుగువేల తిట్కో ఇల్లులు నిర్మాణాలను మంగళవారం సీపీఐ పార్టీ బృందం సందర్శించడానికి సీపీఐ పార్టీ బృందం అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్మించిన చిట్కో ఇల్లులు అప్పుడే ప్రజల చేత అర్హులైన వారి బ్యాంకుల్లో డీడీలు కట్టించుకోవడం జరిగింది. వైయస్సార్ ప్రభుత్వం వచ్చి అప్పుడు అర్హులైన వారిని తప్పించి మరల అర్హుల జాబితాను ప్రవేశపెట్టి డ్వాక్రా సంఘాల ద్వారా వాలంటీర్ల ద్వారా అర్హులైన ప్రజల చేత బ్యాంకు నుంచి లోనులు తీసుకొని ప్రభుత్వానికి జమ చేయడం జరుగుతుంది అర్హులైన ప్రజలకు అచ్చి నాయుడు తోటలో ఉన్న ఇల్లు ఇవ్వకుండా పట్టాలు చేతికిచ్చి డబ్బులు కట్టించుకోవడం అన్యాయం ఇటు ఇల్లులు చేతికి ఇవ్వక అటు ఉంటున్న ఇల్లులకు అద్దె కట్టలేక మధ్యతరగతి కుటుంబాలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అర్హులైన వారు అయ్యుండి మాకు ఇది ఏమి కర్మ అని నెత్తిన బాదుకుని బ్రతుకుతున్నారు అధికారంలోకి రాకముందు వైయస్సార్ ప్రభుత్వం మడమ తిప్పను మాట తప్పను అని ఒక్క రూపాయి కూడా నేను తీసుకోను అని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేసించుకున్న తర్వాత ఆ మాటలన్నీ తుంగలోకి తోసివేసింది ఈ ప్రభుత్వం అని పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అర్హులైన వారికి టిట్కో ఇల్లులు ఇవ్వాలంటే ఇంకా రోడ్లు డ్రైనేజీ ఎలక్ట్రికల్ వాటర్ ఇవన్నీ చేయటానికి ఇంకా రెండు మూడు సంవత్సరాలు పడతాది కావున అప్పటివరకు అర్హులైన ప్రజలకు ఎవరు దిక్కు అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పశ్చిమ నియోజకవర్గం సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు మాట్లాడుతూ జగనన్న ఇళ్లకు తక్షణమే ఐదు లక్షల రూపాయలు ఉచితముగా ఇవ్వాలని సిమెంటు ఇటుక ఇసుక ఐరన్ ఫ్రీగా ఇవ్వాలని వైయస్సార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న సీపీఐ బృందం ఎన్వి త్రినాథ్ బి.గోపాల్‌రావు గండి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గోవులను తరలిస్తున్న వ్యాన్ సీజ్

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో మంగళవారం వేంపాడు టోల్‌గేట్ వద్ద అక్రమంగా గోవులను తరలిస్తున్న వ్యాన్ గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శిరీషా తెలిపారు. ఈ మేరకు వేంపాడు టోల్‌గేట్ వద్ద ఎస్ఐ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న 53 గోవులను వ్యాన్ స్వాధీనం చేసుకొని గోవులను గోశాలకు పంపించడమైనది తెలిపారు. ఒరిస్సాలో గోవులను అమ్మిన మస్తాన్, వాహన డ్రైవర్ నల్లగొండ జిల్లా చింతలపూడికి చెందిన రామావత్ గోపాల్ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు వంటసామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యూరు : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బాధిత కుటుంబాలకు బిజెపి నేతలు సహాయ సహకారాలు అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మూర్తి అప్పలరాజు ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం గిరిజన మోర్చా జిల్లా నేతలు చంద్రావు అరిమెల రాజు మహిళా మోర్చా నేత మంగతల్లి లోకుల చంద్రకిరణ్ తదితరులు బాధిత కుటుంబీకులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బియ్యం కూరగాయలు నిత్యవసర సరుకులతో పాటు దుప్పట్లు చీరలు పంపిణీ చేశారు. అగ్నిప్రమాదంలో తిండి గింజలు సామాగ్రి నగదు సర్వం కోల్పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ఆర్థిక సాయం అందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా భాజపా నేతలు ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఉద్యమాల మేరకు ఎట్రాసిటీ కేసు నమోదు

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పీఎల్‌పురం గ్రామానికి చెందిన వడ్లమూరి నాగేంద్ర హత్య కేసులో నిందితులపై ఎట్రాసిటీ కేసు నమోదు చేయని పోలీసులు తాము చేసిన ఉద్యమాల అనంతరం ఎట్రాసిటీ కేసు కూడా నమోదు చేశారని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయ వాది వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ హత్య కేసులో 302, 201 మాత్రమే పోలీసులు సెక్షన్లు పెట్టారని తెలిపారు. హత్య కాబడిన నాగేంద్ర దళితుడు కావడంతో తాము చేసిన ఉద్యమాల అనంతరం 120బి సెక్షన్‌ను ఎఫ్ఐఆర్‌లో చేర్చారని తెలిపారు. నాగేంద్ర కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు.

ప్రధాన రహదారిలో ముమ్మరంగా డ్రైనేజీలలో పూడికతీత పనులు

విశాలాంధ్ర - యలమంచిలి : పట్టణ మున్సిపాలిటిలో ప్రధాన రహదారి పక్కన గల డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో పారిశుద్ధ్య అధికారులు నిమగ్నమయ్యారు. మంగళవారం శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది జేసిబితో గత కొంత కాలంగా డ్రైనేజీలలో పేరుకుపోయిన మురుగును తొలగించారు. ఈ పనులని మున్సిపల్ కమీషనర్ తోట కృష్ణవేణి దగ్గరుండి పరిశీలించి, పారిశుద్ధ్య సిబ్బందికి, రహదారి పక్కన గల దుకాణ యజమానుదారులకు పలు సూచనలు చేశారు. ఇటీవలే ప్రధాన రహదారి పక్కన గల అక్రమణలు తొలగించడంతో ఈ స్వచ్ఛత పనులు చేయదానికి ఇబ్బందులు తప్పాయనే చెప్పుకోవచ్చు. పట్టణంలో ఇటీవల దోమలు అధికంగా వ్యాప్తి చెందడానికి కారణంగా కాలువల్లో చెత్త పెరుకోపోవడం అని కూడా చెప్పుకోవచ్చు. ప్రస్తుతం మున్సిపల్ సిబ్బంది కాలవల్లో చెత్తని తొలగించడానికి ప్రాధాన్యత ఇస్తున్నందున మురుగు నీరు నిల్వ ఉండదు. దాని వలన దోమలు వ్యాప్తిని సైతం అరికట్టవచ్చని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

గీతం బిజినెస్ స్కూల్ విద్యార్థుల రక్తదానం

విశాలాంధ్ర - మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరాన్ని మంగళవారం నిర్వహించారు. గీతం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అమిత్‌భద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డి నేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై స్వచ్ఛంద రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని తద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్య పడుతుందన్నారు. ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న గీతం ఎక్సలెన్స్ మీట్ (జెమ్-2023) యువజనోత్సవంలో భాగంగా చేపడుతున్న ముందస్తు కార్యక్రమాలను సామాజిక సేవతో ముడిపెట్టడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేసారు. మంగళవారం జరిగిన రక్తదాన శిభిరాన్ని జెమ్-2023 సిఇఓ డాక్టర్ షంషుద్దీన్ షేక్ సంధానకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వరప్రసాద్, ప్రొఫెసర్ మంజశ్రీనాయుడు, మేనేజ్‌మెంట్ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఎన్‌టిఆర్ రక్త నిధి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర - నాతవరం : నాతవరం ఎస్సీ బాలుర వసతి గృహంలో గల పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కీర్తిశేషులు అంకంరెడ్డి జమీలు జ్ఞాపకార్థం నాతవరం గ్రామ ఉపసర్పంచ్ కరక అప్పలరాజు మంగళవారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ వసతి గృహంలో చదువుతున్న పేద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జమీలు జ్ఞాపకార్థం ఈ స్టడీ మెటీరియల్‌ను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం కాస్పూర్ శివప్రసాద్, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ రెడ్డి వరహాలబాబు, వర్తక సంఘం ప్రతినిధి పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అప్పారావు శేఖర్, నాయకులు శెట్టి లచ్చబాబు, వార్డెన్‌లు వరలక్ష్మీ, రొంగలి శివ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపై అగ్నికి ఆహుతి అయిన తోటలు

విశాలాంధ్ర - గోపాలపట్నం : సింహాద్రి అప్పన్న కొండపై వైకుంఠ వాసుల మెట్ల సమీపంలో సుమారు 3 ఎకరాలు గల జీడి, మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. మంగళవారం అధికారులు, సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు తోటల లీజు దారులు చెట్ల సమీపంలో ఉన్న తుప్పలు కొట్టి పోగులుగా వేయటం వల్ల అవికాస్త ఎండ వేడిమికి అగ్గి రెగటంతో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చు అని అంటున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సాయంత్రం గం. 7 లకు మంటలను అదుపు లోనికి తీసుకువచ్చారు.

విద్యార్థులకు డీ వార్మింగ్ మాత్రలు పంపిణీ



విశాలాంధ్ర - పద్మనాభం : జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో మంగళ వారం ఎంఈఓ ఎం శివరాణీ విద్యార్థులకు డి వార్మింగ్ మాత్రలు పంపిణీ చేశారు. ప్రతి ఏటా డి వార్మింగ్ వేసుకోవాలన్నారు. దీనివల్ల శరీరంలో రక్తహీనతను నివారించ వచ్చు అన్నారు. ఏడాది వయసు నుంచి 19 సంవత్సరాల వయసు వరకు ఈ మాత్రలు వేసు కోవాలన్నారు. ఈ యొక్క కార్య క్రమాన్ని అన్ని పాఠశాలలో నిర్వహించడ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని స్వప్న పరిశీలించారు. పాఠశాల ప్రభుత్వ అధికారి గ్రేస్ లిల్లీ సిఆర్‌పి మకర బంగారనాయుడు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పెదబయలు : జాతీయ నులిపురుగుల దినోత్సవం ఆరోగ్యమైన పిల్లల కోసం నులిపురుగుల దినోత్సవ సందర్భంగా డాక్టర్ సింధూరం పడాల్ మంగళవారం పంపి మాట్లాడుతూ నులిపురుగుల నుండి రక్షణకు మీ గోళ్లను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోండి,ఎప్పుడు సుబ్రమైన నీటితో త్రాగండి ఏదైనా తిన్న తర్వాత మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని విద్యార్థులను సూచించారు. మొత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 111 పాఠశాలలు 95 అంగన్వాడీ కేంద్రాలు గ్రామాల్లో ఉన్న డ్రాప్ అవుట్ పిల్లలు కు అనగా 1సం నుండి 19 సం పిల్లలందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి డాక్టర్ రమ, మాట్లాడుతూ. మొత్తం టార్గెట్ 10000మంది ఉన్నట్టు చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ ఓ సింహాచలం ఆరోగ్య కేంద్రం పి హెచ్ ఎన్ పార్వతమ్మ,, వెంకటరావు ఏమ్స్ మూర్తి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం మండలములో గల 1 నుండి 19 సం వయస్సు గల పిల్లలు అందరికీ నులి పురుగులు నివారణకు గాను అల్బెండో జోల్. మాత్రలు మింగించటం జరిగినది. మండలములో గల 111 పాఠశాలల. జూనియర్ కాలేజీలు మరియు 75 అంగన్వాడీ కేంద్రంలో గల మొత్తం 18000 పిల్లలకు గాను 17022 మంది పిల్లలకు అల్బెండోజోల్ మాత్రలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారి డా: రామి రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారినీ డాక్టర్. కె. శైలజ మాట్లాడుతూ అల్బెండో జోలే మాత్రలు పిల్లలకు వేయడం ద్వారా కడుపులో నులిపురుగులను నివారించ వచ్చు తద్వారా పిల్లలో రక్త హీనత ను నివారించి వివిధ అంటు వ్యాధులుకు గురికాకుండా చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డా:.శాహనజ్. హెల్త్ సూపర్వైజర్ ఐ.గోవిందరావు. శ్రీధర్ సిహెచ్ ఓలు, ఎఎన్‌యమ్‌లు హెల్త్ అసిస్టెంట్. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

లక్ష్యాన్ని చేరకుండానే ముగిస్తున్న గోవాడ క్రషింగ్

- యాజమాన్య ప్రకటనతో రైతుల్లో దిగులు
- రైతుల దగ్గర చెరకు ఉండగానే ముగింపు ఏంటని ప్రశ్నిస్తున్న చెరకు రైతు సంఘాలు

విశాలాంధ్ర - చోడవరం : గోవాడ సుగర్స్‌లో 2022-23 క్రషింగ్ సీజన్‌ను ఈ నెల 15తో ముగిస్తామంటూ యాజమాన్యం చేసిన ప్రకటనపై చెరకు రైతు సంఘాలు భగ్గుమంటున్నాయి. దీనిపై చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు వెంకటరమణ (కాసుబాబు) మంగళవారం మీడియాతో మాట్లా డుతూ ఈ యేడాది రైతాంగం తీసుకొచ్చిన చెరకు కాటాల దగ్గరే రోజులు, వారాల తరబడి ఉండి పోవడంతో రైతుకు, ఫ్యాక్టరీకు తీవ్ర నష్టం వచ్చిందన్నారు. రైతుల దగ్గర పొలాల్లో చెరకు నిల్వలు ఉండగానే ఫ్యాక్టరీ కట్టేస్తామంటూ ఎం.డి. ప్రకటించడం అన్యాయమన్నారు. ఆడ లేక మద్దెల దర్వు అన్న ఛందంగా లక్ష్యాన్ని మించి చెరకు గానుగాడే గోవాడ ఫ్యాక్టరీను రాజకీయ రాబందులు, యాజమాన్యంలోని కొందరు అవినీతి పందికొక్కులు వెంటాడి తినడంతో, పేమెంట్లు సకాలంలో చెల్లించ కుండ కార్మిక, కర్షకులను తీవ్ర క్షోభకు గురి చేస్తున్నారన్నారు. ఓవరాలింగు పనుల్లో లక్షలాది రూపాయిలు ఖర్చు చేస్తున్న యాజ మాన్యం, తిరిగి మళ్లీ బ్రేక్ డౌన్లంటూ లక్షలాది రూపాయిలు ఖర్చు చేయడంతో అవినీతి తారాస్థాయికి చేరుకుం టోందన్నారు. రైతుల వద్ద చెరకు పూర్తి అయ్యే వరకు గోవాడ ఫ్యాక్టరీ ఆడా ల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. 2022-23 క్రషింగ్ సీజన్ వారం రోజుల్లో ముగియనున్న సమ యంలో పని చేయని టర్బైన్ మరమ్మత్తు పనులు పూర్తి చేసుకుని శనివారం నుండి వియోగంలోకి వచ్చింది. గత జనవరి నెలలో ఫ్యాక్టరీలో ఉన్న రెండు టర్బైన్‌ల్లో ఒకటి పాడవ్వడంతో ఒకే దానిపై క్రషింగ్ చేయడంతో కోజనరేషన్ ద్వారా విద్యుత్తు

సరఫరా చేయలేక పోయారు. మొత్తమం మీద ఈ యేడాది ఏపి ట్రాన్స్‌కోకు 12,50,000 యూనిట్ల విద్యుత్తు మాత్రమే సరఫరా చేయగలిగారు. సుమారు 40 లక్షల రూపాయిలు వెచ్చించి ఎట్టకేలకు రెండవ టర్బైన్‌ను వినియోగంలోకి తేగలిగారు. దీంతో 12వ తేదిన 22,900 యూనిట్లు, 13న 64,400 యూనిట్లు విద్యుత్తును ఏ.పి. ట్రాన్స్‌కోకు సరఫరా చేసారు. ఈ యేడాది ఇప్పటి వరకు 2 లక్షల 3 వేల 670 టన్నుల చెరకు క్రషింగ్ ఆడగా, లక్షా 69 వేల 973 &ంరకింటాళ్ల పంచదార దిగుబడి చేసినట్లు యాజమాన్య వర్గాలు వెల్లడించాయి. గత సీజన్లో 2.92 లక్షల టన్నులు చెరకు గానుగ ఆడింది.

ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడంలో కమిషన్ విఫలం : బుద్ద నాగజగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్, జిల్లా అధికారులు పూర్తిగా విఫలం చెందారని తెలుగుదేశం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఘాటుగా విమర్శించారు. ఎన్నికల్లో 37 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని దానికి తగిన విధంగా పోలింగ్ స్టేషన్లో ఏర్పాట్లు చేయకపోవడం వల్ల అనేకమంది పోలింగ్ స్టేషన్ వద్ద గంటల తరబడి వేచి చూసి వెళ్లిపోయారని, తమ ఓటు హక్కును వినియోగించు కోలేకపోయారని నాగ జగదీష్ మండిపడ్డారు. అతి పెద్ద బ్యాలెట్ అవడం వల్ల మడతలు పెట్టి ఇవ్వడానికి దాన్ని ఓటర్ తీసుకొని బూత్ లోకివెళ్లి బ్యాలెట్ ని విప్పి తమ అభ్యర్థులకు ఓటు వేసే సమయం ఎక్కువ తీసుకోవడం వల్ల జాప్యం జరిగి జిల్లా మొత్తం మీద వేల సంఖ్యలో ఓటర్లు తిరిగి వెళ్లిపోయారని కనీస సౌకర్యాలు త్రాగునీరు కూడా ఏర్పాటు చేయలేదని రాత్రి 7 గంటల సమయం వరకు కూడా కేవలం మూడు గంటల సమయం ఓటర్ల చీకట్లోనే నిలిచిన ఉన్నారని దీనికి అధికారులు పర్య వేక్షణ లేకపోవడం ఓటర్లను ఇబ్బందులకు గురి చేశారని నాగ జగదీష్ వ్యాఖ్యా నించారు. వైసీపీకి అనుకూలంగా ఓటర్ల నమోదు దగ్గర నుండి పోలింగ్ ముగిసే వరకు యంత్రాంగం ప్రభుత్వాన్ని కనుస న్నంలోనే నడుచుకున్నారని, ఇక జిల్లాకు సంబంధం లేని వారిని బయటికి పంప వలసిన పోలీసులు ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ వైవి సుబ్బారెడ్డిని విశాఖ పట్నంలోనే ఉంచి అదే చిత్తూరు జిల్లాలో యువగళం పాదయాత్ర చేస్తున్న తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని చిత్తూరు జిల్లా వదిలి వెళ్లాలని రెవెన్యూ అధికారులు నోటీస్ జారీ చేసి వదిలి వెళ్ళే వరకు కాపలా కాశారని అదే పోలీసు యంత్రాంగం సుబ్బారెడ్డికి బందోబస్తుగా ఉన్నారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఇక ఎన్నికల్లో సచివాలయంసిబ్బందిని, వాలంటీర్లను వినియోగించుకొని ఓటుకి ?1000 నుండి ? 5000 వరకు వెండి కాయిన్స్ విచ్చల విడిగా పంపిణీ చేశారని ప్రజా స్వామ్యంగా భవిష్యత్తులో ఎన్నికల సజావుగా సాగవని దీనికి వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పంచాయతీ ఎన్నికల దగ్గర నుండి అన్ని ఎన్నికలకు అధికార దుర్వినియోగం దొంగ ఓట్ల నమోద దౌర్జన్యాలు గుండాయిజం రౌడీయిజం చేసి ప్రతిపక్ష పార్టీలను నామినేషన్ వేయకుండా ఏకగ్రీవాలు చేసుకున్న వైనం చూసామని, దానికి అలవాటు పడిన వైసీపీ ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని ఎన్నికల్లో ఇదే పందా అనుసరిస్తుందని, దీన్ని తిప్పి కొట్టే ప్రయత్నం అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఎన్నికల కమిషన్ పై పోరాటం చేయాలని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్త పరిచారు.

జియో టవర్ పటిష్టంగా నిర్మించాలి : రామన్న

విశాలాంధ్ర - పాడేరు : పెదబయలు కన్నెలకట్టు గ్రామంలో కొర్ర గోపాల్, స్వాతి వారి పెండ్లి సందడి కార్యక్రమంలో విశిష్ట అతిధిగా పాల్గొన్న అరకు నియోజకవర్గం 2024 ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్త వంతాల రామన్న అదే పంచాయతీ లో బైతినిలంక గ్రామంలో "జియో" టవర్ నిర్మాణాని పరిశీలించి క్వాలిటీ మెటీరియల్ తో స్ట్రాంగా ఉండేలా నిర్మించాలని జియో టవర్ సిబ్బందిని చూసించారు. ఈ కార్య క్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కూడ కళ్యాణం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్,పాంగి నవీన్ , వైసీపీ నాయకులు, కిల్లో సోమేష్ కుమార్, వెంకట్ (పాస్టర్) భాస్కర్ (పాస్టర్) శివ, వైసీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు.

పస, పొంతన లేని గవర్నర్ ప్రసంగం

మాజీ ఎమ్మెల్యే శీతం శెట్టి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - దేవీపట్నం : ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై గవర్నర్ ప్రసంగం పొంతన లేకుండా ఉందని, ప్రజల ఆకాంక్షలకు ప్రసంగం సత్య దూరంగా ఉందని, నవరత్నాలు, అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామికానికి, వ్యవసాయంకు పెద్దపీట వేశాం అనే గొప్పలు చెప్పడం తప్ప, వాస్తవంగా ఏమిలేవని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వేంకటేశ్వరరావు ఒక ప్రకటనలో విమర్శించారు. నవరత్నాలలో ప్రధానంగా మద్యనిషేదం చేయలేదని, జలయజ్ఞం లో ఒక్క ప్రాజెక్టు కూడా లేదని గృహ నిర్మాణం లో 25 లక్షల ఇళ్ళు కడతామని కట్టలేదన్నారు. విశాఖలో ప్రభుత్వ ఆస్తులు తనఖా పెట్టారని, పాఠశాలలు సైతం మూసేసారన్నారు. నాలుగు సంవత్సరాలలో కొత్త పరిశ్రమలు రాలేదన్నారు. ఒప్పందాలు కుదుర్చుకున్న పరిశ్రమలు సైతం తరలిపోయాయన్నారు. రెండు లక్షల ముప్పై వేల ఉద్యోగాలు భర్తీ చేస్తానని వాగ్దానం చేసి ఉద్యోగాలు ఇవ్వలేదని, ప్రతి సంవత్సరం జాబ్ కాలెండర్ ఇస్తానని చెప్పి ఇవ్వక పోవడం సిగ్గు చేటన్నారు. గ్రామ, వార్డు సచివాలయల పాలన వల్ల ప్రభుత్వ వ్యవస్థలు కుంటుపడ్డాయని, పంచాయతీ రాజ్ శాఖ, నీటి పారుదల శాఖ, రెవిన్యూ శాఖ, వ్యవసాయ శాఖ మొదలగు శాఖలను నిర్వీర్యం చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లేదని, అమరావతి రాజధాని నిర్మాణం ఆపారని,, విజయవాడ - గుంటూరు మధ్యలోనే రాజధాని ఉంటుందని వాగ్దానం చేసి ఇప్పుడు ప్రజల్ని మొసం చేస్తున్నారన్నారు.రాష్టాని అప్పుల ఊబిలోకి నెట్టి, అభివృద్ధి, సంక్షేమము గాలికి వదిలారాన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా సక్రమంగా జీతాలు కూడా ఇవ్వటం లేదన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి నెరవేర్చలేదు. సీపీఎస్ వారంలో రద్దు చేస్తానని ఇచ్చిన హామీ ఏం చేశారో తెలియదన్నారు. గిరిజన మారుమూల ప్రాంతాల అభివృద్ధి నిధులు, గిరిజన సబ్ ప్లాన్ నిధులు ఎమోతున్నాయో తెలియడం లేదన్నారు. రాష్ట్రంలో 5కోట్ల ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా పాలన సాగిస్తున్న వైస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్దదంగా ఉన్నారని శీతంశెట్టి జోస్యం చెప్పారు.

నేడు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పిఎంఈజీపి) పై అవగాహన సదస్సు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నేడు నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో లాలం సీతయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల మండలి సహాయ సంచాలకులు డాక్టర్ వి పద్మ ఆదేశాల మేరకు సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ పథకంపై ఆసక్తి కలిగిన గిరిజన నిరుద్యోగ యువత పరిశ్రమలు స్థాపించుటకు ఆసక్తి కలిగిన ఔత్సాహికులు ఎవరైనా ఈ అవగాహన సదస్సుకు విచ్చేసి పథకం వివరాలు తెలుసుకోవచ్చన్నారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా పరిశ్రమల శాఖ మరియు బ్యాంకు అధికారులు, ఖాది కమిషన్ అధికారులు హాజరవుతున్నారని ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువత మరియు ఔత్సాహీకులు సద్వినియం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మోదకొండమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - హుకుంపేట : మన్య ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వ హించాలని స్థానిక సర్పంచ్ వెంకట పూర్ణిమ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మోదకొండమ్మ ఆలయ వద్ద గ్రామ పెద్దలు, నాయ కులు, ఉపాధ్యాయు లు, ఉద్యోగుల, యువకులుతో సమావేశం ఏర్పాటు చేసి జాతర అధ్యక్షుడు, కార్యదర్శులు ఎనుకోవాటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 7, 8 ,9 నెలలో నిర్వహించే జాతరకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా పాంగి బొంజుబాబు, కార్యదర్శిగా గడుతూరి సన్యాసిరావు, ట్రెజరరీగా ప్రసాద్, గోవిందు, గౌరవ అధ్యక్షులుగా వెంకట పూర్ణిమ, ఎంపీపీ రాజుబాబు, జడ్పీటీసీ మత్స్యలింగం, ఎంపీటీసీ రమ, గణేష్, రాజారావులను ఎనుకో జరిగిందని తెలిపారు. ప్రతి ఏడాది నిర్వహించే ఈ జాతరను మండల ప్రజలు, నాయకులు సలహా సహకారంతో ఘనంగా నిర్వహించాలని ఆమె కోరారు.

ఫలకం వేసారు... పని మరిచారు

విశాలాంధ్ర - ఆనందపురం : అనందపురం మండలంలో బంటుపల్లి వారి కల్లాలు పరిధిలోగల, గొట్టిపల్లి వారి కల్లాలు, మచ్చ వానిపాలెం, ఆకుల వారి కళ్లాలు మధ్య అప్పట్లో తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆనాడు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మాత్యులు కానీ పంచాయతీలో అభివృద్ధి పనులు మాత్రం శూన్యం అంటున్నారు, రాళ్లమద్య వాహనదారులు అనేకసార్లు ప్రమాదాలకు గురైన కూడా అధికారులు కు మాత్రం ఎటువంటి చలనం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు, అనేకసార్లు పలు పత్రికల్లో ప్రచురించిన కూడా ఎటువంటి పరిష్కారం కూడా చేయలేదు, ప్రజలు. మచ్చవాని పాలెం వెళ్లడానికి సరైన రోడ్డు సదుపాయాలు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని గంట శ్రీనివాసరావుకు ఎన్నో అర్జీలు పెట్టుకుంటేనే ఈ శంకుస్థాపన జరిగిందని శిలాఫలకం అయితే చెక్కుచెదరలేదు కానీ రోడ్డును మాత్రం ప్రజలు ఇంటికి చేరుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఏరికోరి ఎంచుకున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలోనైనా ప్రజలకు మంచినీరు రోడ్డు సదుపాయాలను కల్పించాలని కల్పిస్తారని పంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు.

పాయకరావుపేట విచ్చేసిన కంచి కామకోటి పీఠాతిపతి

విశాలాంధ్ర - పాయకరావుపేట : తమిళనాడులోని కంచి కామకోటి పీఠాధిపతి శంకర జయేంద్ర సరస్వతి పాయకరావుపేట విచ్చేశారు. అన్నవరం నుండి నర్సీపట్నం వైపు వెళ్తున్న ఆయన పట్టణంలోని పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయులు, వేటూరి సాహితీ పీఠం వ్యవస్థాపకులు కలగ రామజోగేశ్వర శర్మ ఇంటికి విచ్చేశారు. అక్కడ శంకర జయేంద్ర సరస్వతి స్వామికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజలు నిర్వహించారు. కెఆర్‌జె శర్మ దంపతులు జయేంద్ర సరస్వతికి స్వర్ణ పుష్పాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుని తపోవనం పీఠాదిపతి సచ్చి దానంద సరస్వతి స్వామిజీ, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర - కొయ్యూరు : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వ హించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో మేరీ రోజ్ డౌనూరు పిహెచ్సి వైద్యాధికారిణి లలిత విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. కడుపులో ఉన్న నులిపురుగుల నివారణతో అనారోగ్యాలను నివారించ వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ హరిదేవ్ ఉపాధ్యాయులు వెంకటగిరిబాబు ఆరోగ్య సిబ్బంది పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుకుంపేట : జాతీయ నులిపురుగల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ఉప్ప, హుకుంపేట ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారులు డా. ప్రశాం త్.డా.గాయత్రి, ఐసిడిఎస్ సీడీపీవో బాల చంద్రమణిదేవిల ఆద్వర్యంలో చిన్నారులకు, విధ్యార్దులకు నులిపురుగుల మాత్రాలు వేయించారు. ఈ నేపద్యంలో మండల కేంద్రంలో కేజీబీవి. పెదగరువు, గత్తుం పాఠశాలలు మరియు పలు గ్రామల అంగన్వాడి కేంద్రాల్లో వెల్లి నులిపురుగుల నివారణపై అవగాహాన కల్పించారు.

ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - విశాఖ : ఫీజులతో సంబంధం లేకుండా ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని జిల్లా రీజినల్ ఇన్ స్పెక్షన్ ఆఫీసర్ (ఆర్ఐఓ) ఉమ రాణికి ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు ఆమెను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఫీజులు చెల్లించలేదని, ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకుని, ఫీజులతో సంబంధం లేకుండా హాల్ టికెట్లు ప్రతి విద్యార్థికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మంచినీటి సదుపాయం, వాష్ రూమ్స్, ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచి విద్యార్థులకు విశాలమైన వాతావరణ కల్పించి పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని కోరారు. దీనిపై ఆర్ ఐ ఓ ఉమా రాణి సానుకూలంగా స్పందిస్తూ ఇప్పటికే అన్ని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలకు హాల్ టికెట్లు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ వినతి మేరకు మరొకసారి అన్ని కళాశాలలకు సమాచారం ఇస్తామని చెప్పారు. విద్యార్థులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - కూనవరం : జనసేన పార్టీ పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూనవరంలో ఆ పార్టీ కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు నిస్వార్థ రాజకీయాలకు పునాదిగా ఏర్పాటైన జనసేన పట్ల ప్రజల్లో రోజురోజుకీ ఆదరాభిమానాలు పెరుగుతున్నాయని వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర నియోజకవర్గ కన్వీనర్ సాంబశివ ఉపసర్పంచ్ మల్లంపల్లి హేమంత్ రాము బద్రి తదితరులు పాల్గొన్నారు

బలిపీఠమెక్కుతున్న భయపడని పట్టభద్రులు : ఆదివాసి జెపసీ

విశాలాంధ్ర - జికే వీధి : బలిపీఠమెక్కుతున్న పట్టభద్రులు భయపడటం లేదని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెపసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో హైడ్రో పవర్ ప్రాజెక్టులు నిర్మాణం జరిగితే ఆ ప్రాంత ఆదివాసీల జీవనం చిన్నాభిన్నమౌతుందన్నారు. ప్రాజెక్ట్ ల నిర్మాణం చేయొద్దని గత కొంత కాలంగా ఆ ప్రాంత ఆదివాసీలతో కలిసి పోరాటం జరుపుతుండగా,ఆదివాసీ జెపసి బృందం గతంలో కేంద్ర మంత్రులు చింతపల్లి వచ్చినప్పుడు కలిసి హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేయొద్దని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత వారం రోజుల నుండి ఆదివాసీ జెపసి బృందం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను, జాతీయ ఎస్టీ కమీషన్‌ని, రాష్ట్రపతిని కలిసి హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం ఆపాలని, ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను సక్రమంగా అమలు చేయించాలని, రద్దు చేసిన జిఓ త్రీని పునరుద్దరించాలని కోరడానికి ప్రయత్నాలు చేస్తుండగా, సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎర్రవరం హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే నష్టపోయే 38 గ్రామాలకు చెందిన కొంతమంది పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటును హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మించే పార్టీకి అనుకూలంగా వేసినట్లు బహిరంగంగా చెప్పడం విస్మయానికి గురి కావాల్సి వచ్చిందన్నారు. ఇంత జరుగుతున్న పట్టభద్రులు తెలుసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. పట్టభద్రులే ఇలా ఉంటే సామాన్యులు, నిరక్షరాస్యులు ఎలా ఉంటారో అర్ధం చేసుకోవచ్చునన్నారు. భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పలేమని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

ముగ్గురు ఉప ఖజానాధికారులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పాడేరు : పాడేరు ఉప ఖజానా కార్యాలయంలో అవినీతి ఆరోపణలుపై అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు పిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ గతంలో జిల్లా కలెక్టర్ ఉప ఖజానా కార్యాలయంలో స్వయంగా సందర్శించి, అరా తీసి విచారణ చేశారు. గత ఏడాదిలో పాడేరులో జరిగిన మోదకొండమ్మ అమ్మవారి జాతరలో చింతపల్లికి చెందిన గిరిజనుడు జాతరలో విద్యుత్ అలంకారణ నిర్వహణకు, ప్రభుత్వం మోదకొండమ్మ జాతరకు సుమారుగా కోటి రూపాయలు నిధులు విడుదల చేసిన విషయం విధితమే.జాతరలో విద్యుత్ అలంకారణ చేసిన గిరిజనుడుకి 34 లక్షలు పాడేరు ఐటీడిఎ కార్యాలయం నుంచి నిధులు విధుల చేసి, బిల్లును ఉప ఖజానా కార్యాలయానికి చేరుకుంది. దింతో 34 లక్షల విద్యుత్ అలంకారణ బిల్లును విడుదల చేయటానికి సుమారుగా 16 లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దింతో సబ్ ట్రెజరి అధికారి, సీనియర్ అకౌంటెంట్ అధికారులకు సుమారుగా 6 లక్షలు రూపాయలు లంచంగా ఇచ్చిన 34 లక్షల బిల్లును మాత్రం ట్రెజరి అధికారులు విడుదల చేయలేదు. దింతో బాధితుడు విసుగుపోయి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశాడు. బాధితుడు పిర్యాదుతో విచారణ జారిపించిన కలెక్టర్ ముగ్గురు ఉప ఖజానా అధికారులు సబ్ ట్రెజరి అధికారి శ్రీనివాస రావు, సీనియర్ అకౌటెంట్ బాబురావు, అశోక్ కుమార్ లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మంగవరం పీహెచ్‌సీలో నులిపురుగుల నివారణ కార్యక్రమం

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : మండలంలోని మంగవరం ప్రాథమిక ఆరోగ్య పరిధిలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి మురళీకృష్ణారెడ్డి తెలిపారు. 3517 మందికి నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని నిర్ణయించగా, 3291 మందికి వేశామని, 93 శాతం మందికి వేయగలిగామని, మిగిలిన వారికి ఈ నెల 18వ తేదీన నులిపురుగుల మాత్రలు వేస్తామని తెలిపారు.

ప్రమాదం జరిగే వరకూ స్పందించరా..?

విశాలాంధ్ర - సీలేరు : గూడెం నుండి సీలేరు ప్రయాణణ మంటేనే ప్రయాణికులు హడలి పోతున్నారు. ఎదురుగా ఏదైనా వాహనం వచ్చినప్పుడు వాహనాన్ని పక్కకు మళ్లించి ఇదంతా రహదారే అనుకుని రోడ్ పక్కకు వెళ్తే గోతిలో పడి ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. మండల పరిధి అయిన గూడెం నుండి సీలేరు వరకు అక్కడక్కడ రహదారి మరమ్మతులు చేస్తున్నప్పటికీ చాలా చోట్ల ప్రమాద హెచ్చరికల బోర్డులు లేవు. దీని వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురైన సంధర్భాలు ఉన్నాయి. కొన్ని చిన్న చెక్‌డ్యాంలు శిధిలవస్థలో ఉన్నప్పటికీ నిర్మాణ పనులు ఇంకా మొదలు కాలేదు. రహదారి కూడా రాళ్లమయం అయి వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రమాద స్థలాలు గుర్తించి, హెచ్చరికలు బోర్డులు పెట్టి రహదారి పనులు త్వరగా పూర్తిచేయాలని దారకొండ, దుప్పులవాడ, సీలేరు ప్రాంతాలకు చెందిన వాహనదారులు కోరుతున్నారు.

పాలకులు, అదికారుల అండ దండలతో కరుగుతున్న కొండలు..

విశాలాంధ్ర - చోడవరం : ప్రజా ప్రతినిధులు, అధికారుల అండ దండలతో ఒకటి రెండు చోట్ల కాదు జిల్లా నలుమూలల గ్రావెల్, ఇసుక, కంకర అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అధికార పార్టీ నేతల దన్నుతో చోటా నాయకులు రెచ్చిపోతున్నారు. జిల్లాలో లీజు క్వారీల కంటే అక్రమ క్వారీలే ఎక్కువ. తాత్కాలిక పర్మిట్ల పేరుతో అనుమతులకు మించి అడ్డూ అదుపూ లేకుండా తవ్వి తరలించుకు పోతున్నారు. జగనన్న కాలనీల చదును పేరుతో ప్రైవేట్ అమ్మకాలు సాగిస్తున్నారు. రాత్రియితే చాలు జె.సి.బి, ప్రొక్లైన్లతో తవ్వి వందలాధి ట్రాక్టర్లు తో గ్రావెల్, ఇసుక, మట్టి, కంకర తరలిస్తున్నారు. పంచాయితీ, రెవెన్యూ అధికారులకు తెలిసినను అక్రమ తవ్వకాలు, రవాణా అడ్డుకోవడం మా పని కాదు అన్నట్లు మొద్దు నిద్ర నటిస్తున్నారు. గనులు శాఖ అధి కారులు దాడి చేసెలోగా కొండలు పిండైపోతున్నాయి. కొండలు కరిగించి, గెడ్డలు కప్పేసి సహజ వనరులను ధ్వంసం చేస్తున్నను అధికారులు కాసులకు కక్కుర్తి పడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో బి.ఎన్.రహదారిని ఆనుకొని ఉన్న వ్యవసాయ భూములు కాస్తా స్థిరాస్తి వెంచర్లు గా మారుతున్నాయి. మండలం లోని ఖండేపల్లి, భోగాపురం, జుత్తాడ, గౌరీ పట్నం, రోలుగుంట మండలం ఎం.కె.పట్నం శివారు పెదపేట వద్ద, రావిక మతం, బుచ్చయ్య పేట మండలాల్లో పెద్ద ఎత్తున అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతున్నను అధికారులు ఒకటి, రెండు దాడులతో సరిపెడుతున్నారు. అక్రమార్కులను కఠినంగా శిక్షించి, విలువైన సహజ వనరులను కాపాడవలసినదిగా ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

761వ రోజుకు విశాఖ ఉక్కు దీక్షలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు పరి రక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 761వ రోజు రిలే నిరాహారదీక్షలు లో ఎఫ్.ఎం. డి,ఆర్ఎస్ అండ్ ఆర్ ఎస్, సీ. ఎం. ఈ, ప్లాంట్ డిజైన్, వి.,ఎస్. జి. హెచ్, కార్మికులు పాల్గొన్నారు వారిని ఉద్దేశించి పోరాట కమిటీ సభ్యులు డి,ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, యు,రామ స్వామి, డి.వి,రమణారెడ్డి, సన్యాసిరావు,,యు వి,కృష్ణంరాజు, మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సమస్యను కొంతమంది పార్లమెంట్ సభ్యులు పార్లమెంటులో ప్రశ్నల సంఖ్యను పెంచేందుకు ఉపయుక్తంగా ఉందని అన్నారు.ప్రశ్నలు సంధించే పార్టీల పార్లమెంటు సభ్యులు పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడకుండా కేవలం ప్రశ్నించడం వల్ల ఎవరికి లబ్ధి చేకోరుతుందన్నారు. ప్రశ్నలు అడిగే సరలిన్ని మార్చండి అని అనేకసార్లువిజ్ఞప్తి చేసిన వినకుండా బిజెపికి అనుకూలంగా ప్రశ్నలు అడగడం అభ్యంతరకరంగా ఉందన్నారు. విశాఖ ఉక్కు గనులు ఎందుకు ఇవ్వలేదు? ఎప్పుడు ఇస్తున్నారు, అనేక ప్రైవేట్ ఉక్కు పరిశ్రమలకు వేల కోట్లు రుణాలు వడ్డీలు మాఫీ చేశారు, స్టీల్ ప్లాంట్‌కి ఎందుకు చెయ్యలేదు, ప్లాంట్ అప్పులనుఎందుకు ఈక్విటీగా మార్చలేదు, ఏడాది 28 వేల కోట్లు చేసింది కంపెనీ ప్రతి నెల మూడు నాలుగు వందల కోట్లు నికర లాభాలు అర్పించిన కంపెనీని ఏడాది 2700 కోట్లు నష్టానికి వెళ్లడానికి కారణం ఏంటి, రా మెటీరియల్ కొనుక్కోవడానికి, యంత్రాలు మెయింటినెన్స్‌కు స్పేర్స్ కొను క్కోవడానికి, వర్కింగ్ క్యాపిటల్ పెంచుకోవడానికి, ఖాళీగా ఉన్న 4900 ఉద్యోగాల నియామకాలు ఎందుకు చేయడం లేదు, ఎందుకు నిరాకరిస్తున్నారు, వంటి ప్రశ్నలు పార్లమెంటు సభ్యులు అడిగినట్లయితే దేశప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి అన్నారు. 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యం నుండి సగానికి పైన సామర్థ్యాన్ని ఉత్పత్తిని తగ్గించిన కేంద్రం, పార్లమెంట్లో కేంద్ర మంత్రి ప్లాంటును పూర్తిసామర్థ్యంతో నడిపిస్తున్న నష్టాలు వస్తున్నా యని నిన్న చెప్పడం దురదృష్టకరమన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నష్టాల కంపెనీగా ముద్రవేయాలని కేంద్ర కుట్రం పన్నిందన్నారు. తెలుగువారి ప్రధాన ఆకాంక్షైన విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ దీక్ష శివరంలో విభాగాలు ప్రతినిధులు ఐ.శ్రీను, వరసాల బాలకృష్ణ, వెంకట్రావు డి.మధు, శ్రీనివాస నాయుడు పాల్గొన్నారు.

వినియోగం లేని కేబుల్స్, ఎలక్ట్రికల్ పోల్స్‌ను తొలగించండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : వినియోగం లేని కేబుల్ వైర్లు, ఎలక్ట్రికల్ పోల్స్ తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు ఆదేశించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఎండాడ జంక్షన్ నుండి ఐ.టి. సెజ్ వరకు అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జి-20 సదస్సుకు దేశ విదేశాల నుండి అతిధులు వస్తున్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా విశాఖ నగరం ఒక సుందర నగరంగా తీర్చి దిద్దాలని అందుకు రోడ్డు, జీబ్రా క్రాసింగ్ లైన్స్, పారిశుధ్యం, విద్యుత్ అలంకరణ, పచ్చ దనం, ఫుట్ పాత్లు నిర్మాణం లాంటి సుందరీకరణ పనులు నాణ్యతతో పూర్తిచేయాలని ఆదేశించారు. వినియోగం లేని అనవసర ఎలక్ట్రికల్ పోల్స్, కేబుల్ వైర్లు, ప్రకటన బోర్డులు ఆక్రమణలు తొలగించాలని, ప్రకటన బోర్డులు సక్రమంగా కట్టాలని, వేలాడే కేబుల్స్ వైర్లు సక్రమంగా కట్టాలని, ఎండాడ చెరువుకు మరమ్మత్తులు చేపట్టి ఫుట్ పాత్ రెండు వైపులా మరమ్మత్తులు, పెయింటింగ్ వేయించాలని, భావన నిర్మాణ వ్యర్థాలు అక్కడక్కడ వున్నాయని వాటిని వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎండాడ పరిసర ప్రాంతాలలో పారిశుధ్యం సరిగా నిర్వహించక పోవడంపై శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే శుభ్రం చేసి డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలాగే ఐటి సెజ్ బిల్డింగ్ నుండి భీమిలి బీచ్ కలిసే రోడ్డు పాడైనందున వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, పట్టణ ప్రణాళికాధికారి బి.సురేష్ కుమార్, డిడి (హార్టికల్చర్) ఎం. దామోదర రావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎన్.కిశోర్, డిసిపి పద్మజ, ఎసిపి రఘునాధ రావు, డి.ఇ. వంశీ, తదితర అధికారులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి...

ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పీతల మూర్తి యాదవ్..

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ స్థాపించి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని పదవ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జీవీఎంసీ 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మద్దిలపాలెం, పితాపురం కాలనీ కళాభారతి వద్ద జనసేన ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా జనసేన జెండాను ఎగరవేయాగ జనసైనికులు జెండా వందనం చేశారు. అనంతరం పది కేజీల కేక్ కట్ చేసి జనసైనికులకు అందజేసి పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జనసైనికులు, అభిమానులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మూర్తి యాదవ్ మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు అష్ట కష్టాలు పడు తున్నారన్నారు. ముఖ్యంగా చదువుకున్న యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం వలన తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనయ్యి ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో యువత పవన్ కళ్యాణ్ కి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. అందుకు ఇటీవల రణస్థలంలో జరిగిన యువగళం సభ విజయవంతం కావడమే నిదర్శనం అన్నారు. పార్టీ కార్యకర్తలు, శ్రేణులు జనసేన అభివృద్ధికి, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపున కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడానికి ఇంత మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు రావడాన్ని ఆయన అభినందించారు. సుమారు 100కి పైగా జనసైనికులు, వీర మహిళలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య, రూప, శేఖర్, పీతల మదుసూదన్ రావ్, పండు, సత్యం, తిరుమల, రవి, కిషోర్ పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితో నూతన ఆవిష్కరణలు

పల్సస్ గ్రూప్ సీఈవో డాక్టర్ శ్రీనుబాబు గేదెల

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విద్యార్థులే ప్రపంచ భవిష్యత్తును రూపొం దిస్తారని విద్యా ర్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని నూతన ఆవిష్క రణకు నాంది పలకాలని పల్సస్ గ్రూప్ సీఈవో డాక్టర్ శీను బాబు గేదెల పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ 72వ వార్షిక వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. చాట్ జీపిటి, సాంకేతిక పురోగతులు ప్రస్తుత విద్యా వ్యవస్థకు ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయన్నారు. సృజనా త్మకత గల విద్యార్థులే నూతన ఆవిష్కరణలు, కొత్త వ్యాపారాలు ప్రారంభించి ప్రపంచ సమస్యలను పరిష్కరిస్తారన్నారు. విద్య అంటే కేవలం డిగ్రీ పొందడమే కాదని జ్ఞానాన్ని అవసరమైనప్పుడు ఎక్కడ, ఎలా ఉపయోగించాలో తెలియజేస్తుందన్నారు. పాశ్చాత్య విశ్వవిద్యాలయాల విద్యార్థులు ఎందుకు విజయ వంతమైన పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారో గుర్తురె గాలని, భారతదేశం ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల విద్యార్థులు ఎందుకు చేయలేరని ఆలోచన చేయాలన్నారు. తాను ఏయూ ఫార్మసీ కళాశాల పూర్వ విద్యార్థినినని, పీజీ చేస్తున్న పుడు, పరిశోధనకు సంబంధించిన సాహిత్యాన్ని పొందడంలో ఇబ్బంది పడ్డానని, ఇప్పుడు, ఆ సమస్య పరిష్కారం పల్సస్ గ్రూప్‌గా అవతరించి, 7,000 మంది ఉద్యోగుల సామ్రాజ్యాన్ని సృష్టిం చిందని, ఇది విద్యార్థులకు ఆచార్యులకు సమాచారాన్ని అందించడంతో పాటు, భవిష్యత్తులో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సామాన్య ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య వ్యవసాయ సమాచారాన్ని వారి ఇష్టపడే భాషలో అందించడానికి కృషి చేస్తుందని చెప్పారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి నిర్ధారణ శిబిరాలు

జిల్లా విద్యాశాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో 24 మండలాల్లో వున్న 18 సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు ఉచితముగా ఉపకరణములు (వీల్ చైర్లు, ట్రై సైకిల్స్, సిపి చైర్లు, వినికిడి యంత్రాలు, బ్రెయిలీ కిట్స్) అందించుటకు ఈనెల 15, 16, 17 తేదీల్లో డివిజన్ల వారీగా ఉపకరణముల వైద్య గుర్తింపు నిర్ధారణ శిబిరాలను అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి, ఎక్స్‌అఫీసియో డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ కో - ఆర్డినేటర్ ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు. ఈనెల 15న అనకాపల్లి పట్టణంలో గల వుడ్ పేట జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ నందు జరిగే వైద్య శిబిరంలో అనకాపల్లి, పరవాడ, మునగపాక, కసింకోట, అచ్చుతాపురం, ఎలమంచిలి, రాంబిల్లి, ఎస్. రాయవరం, పాయకరావుపేట, నక్కపల్లి మండలాల దివ్యాంగులు హాజరుకావాలని కోరారు.

16న చోడవరం జిల్లా పరిషత్తు హైస్కూల్లో జరిగే శిబిరానికి చోడవరం, దేవరాపల్లి, సబ్బవరం, చీడికాడ, బుచ్చయ్యపేట, వి.మాడుగుల, కె. కోటపాడు మండలాలకు చెందిన దివ్యాంగులు, 17న నర్సీపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్లో (మెయిన్ స్కూలు) జరిగే గుర్తింపు నిర్ధారణ శిబిరంలో నర్సీపట్నం, రోలుగుంట రావికమతం, కోటవురట్ల, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ మండలాలు చెందిన 18 సంవత్సరాల లోపు దివ్యాంగులు హాజరుకావాలని ఆమె తెలిపారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, రెండు ఫోటోలతో హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో గిరిజన గ్రామాలు

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని సర్వేల గ్రామం నుండి వెంకట రామాపురం గ్రామానికి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ సడక్ యోజన కార్యక్రమం ద్వారా రోడ్డు నిర్మాణానికి చంద్రవంక వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 216.96 లక్షలు మంజూరు చేసింది. ఈ పనులను హైదరాబాదులోని ఎన్ఆర్ కనస్ట్రక్షన్స్ వారికి అప్పజెప్పారు. రోడ్డు నిర్మాణం పూర్తి అయింది. చంద్రవంక వాగుపై బ్రిడ్జ్ నిర్మాణానికి ఐదు పిల్లర్స్ వేశారు. 5 పిల్లర్స్ నిర్మాణం జరుగుతుండగా మావోయిస్టులు కనస్ట్రక్షన్స్ కంపెనీకి చెందిన ట్రాక్టర్, మిక్సింగ్ మిషన్, ప్రోక్లైనర్ తదితర యంత్రాలను దగ్ధం చేయటంతో బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయింది. 2020 నుండి ఐదు సంవత్సరాలు పాటు బ్రిడ్జి నిర్మాణం సమయం ఉండగా మావోయిస్టుల చర్యతో మధ్యలో ఆగిపోయింది. దీంతో వెంకటరాంపురం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

2023-24కి గాను బ్రిటిష్ కౌన్సిల్ స్టెమ్ స్కాలర్‌షిప్‌లు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విద్యావకాశాలు సాంస్కృతిక సంబంధాల కొరకు యునైటెడ్ కింగ్‌డమ్ యొక్క అంతర్జాతీయ సంస్థ అయిన బ్రిటిష్ కౌన్సిల్, స్టెమ్‌లో మహిళలకు బ్రిటిష్ కౌన్సిల్ ఉపకారవేతనాల మూడవ సమిష్టి కార్యక్రమాన్ని ప్రకటించింది. ఇండియా, ఇతర దక్షిణాసియా దేశాల నుండి మహిళా స్టెమ్ స్కాలర్లకు 26 ఉపకారవేతనాలు ఫెలోషిప్స్ రిజర్వు చేయబడ్డాయని బ్రిటిష్ కౌన్సిల్, ఇండియా, విద్యా నిర్దేశకులు రితికా చంద్ర పారూక్ తెలిపారు. దేశ-నిర్దిష్ట యోగ్యత లేకుండానే ప్రతిభా ప్రాతిపదికన ప్రదానం చేయబడ్డాయన్నారు. ఇవి 6 యుకె ఉన్నత విద్యా సంస్థల వ్యాప్తంగా ఉన్నాయని, కోవెంట్రీ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ బాత్, యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్, యూనివర్సిటీ ఆఫ్ సౌతాంప్టన్, ఇంపీరియల్ కాలేజ్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్ అనే ఆరు విద్యాసంస్థలన్నారు. ఎంపిక చేయబడిన మహిళా స్కాలర్లు స్టెమ్‌లో తమ కెరీర్లను పెంపొం దించుకోవడానికి యుకె యొక్క సుప్రసిద్ధ స్టెమ్ రంగాలలో ప్రావీణ్యతను సాధించడం ద్వారా తమ స్వదేశములో పరిశోధన వినూత్న ఆవిష్కారాలను ప్రోత్సహిం చడానికి ఈ ఉపకారవేతనాలు సహాయపడతాయని చెప్పారు.

నులి పురుగుల నివారణతో ఆరోగ్య పరిరక్షణ

విశాలాంధ్ర బ్యూరో - ఏఎస్ఆర్ జిల్లా: పిల్లలలో నులిపురుగుల సమస్య లేకుండా నివారించటం ద్వారా పిల్లల ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. మంగళవారం జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీకృష్ణాపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను మింగించి నులిపురుగుల దినోత్సవాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిధిలోని చిన్నారులకు

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసారు. మంగళవారం స్థానిక గుడివాడ కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని పీఓ సందర్శించారు. అంగన్వాడీ చిన్నారులతో ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఝాన్సిలక్ష్మి, సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవీపట్నం: మండలంలోని ఇందుకూరుపేట గ్రామం లోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం మండల విద్యాశాఖాధికారి వై.మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో ఏఎన్ఎం ఆశా వర్కర్‌లు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రాజవొమ్మంగి మండలం

జడ్డంగి పిహెచ్‌సి పరిధిలో 92 శాతం నులిపురుగుల మాత్రలు పంపిణీ జరిగినట్టు వైద్యురాలు సేవాసుజి తెలిపారు. 32 స్కూల్స్, 5 హాస్టల్స్, 41 అంగన్వాడీ కేంద్రాలలో కార్యక్రమం పూర్తి చేసామని తెలిపారు. 2631 పిల్లలకు గాను 2420 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు మింగించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజినీ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం

రేకపల్లిలోని స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యాలయంలో నులి పురుగుల నివారణకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ధనలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్స్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఎటపాక: ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ స్కూల్ హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ దివ్య, మెడికల్ సిబ్బంది, సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగూడ: చిన్నారులకు రక్తహీనత నివారించేందుకు గాను నులిపురుగుల మందులను పంపిణీ చేస్తున్నట్లు అల్లూరి జిల్లా డిటిసి ఓ.విశ్వేశ్వర

నాయుడు చెప్పారు. స్థానిక దుంబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దుంబ్రిగూడ కేజీబీవీ బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ సాంబశివరావు, సిబ్బంది బాబురావు ,హెల్త్ అసిస్టెంట్ ఎస్ స్వామి, ఏఎన్ఎంలు కిరణ్మయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్షిత మంచినీరు అందించేందుకు కృషి

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం కుమ్మూరు పంచాయతీ సర్పంచ్ నాగార్జున ఆధ్వర్యంలో కొత్తగా వేసిన పైప్ లైన్ తాటి గుంపునకు మంచినీళ్లు అందకపోవడంతో సంబంధిత అధికారి ఏఈ బుచ్చిబాబుతో మాట్లాడి బోర్ వేసి మోటర్ కనెక్షన్ ద్వారా వారికి మంచినీళ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటరాజు, వీఆర్ఓ రామకృష్ణ, ఉప సర్పంచ్ మారయ్య, వార్డ్ మెంబర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకి వితరణ

విశాలాంధ్ర - కూనవరం: ఇటీవల అగ్ని ప్రమాదంలో నర్సింగపేట గ్రామానికి చెందిన సోడే కన్నయ్య ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సుమారు 10 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లింది. 50 బస్తాలు ధాన్యం కాలిపోయింది. వైసిపి మండల పార్టీ ఆధ్వర్యంలో బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఆలూరి కోటయ్య, ఎంపీపీ పాయం రంగమ్మ, యూత్ ప్రెసిడెంట్ సోందే పాపారావు, పూర్ణ, అరవ దివాకర్, సర్పంచ్ సున్నం అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలం బడనాంపల్లి పంచాయితీ కొత్తవీధి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలి సర్వం కోల్పోయిన బొనేం కామరాజు కుటుంబానికి అండగా నిలుస్తూ టీడీపీ నేతలు ఆర్థిక సాయం చేశారు. లబ్బర్తి ఎంపీటీసీ, మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు 2000రూ నగదు, 25కేజీల బియ్యం,ఒక్కొక్కరికి 4జతల బట్టలు, కూరగాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జెట్టి మధు, మరిచర్ల శ్రీను, కిలాడి రాంబాబు, సుంకర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

విశాలాంధ్ర - పెదబయలు: మండల పరిషత్ క్వార్టర్ సముదాయంలో గల నీలగిరి చెట్లు వేలం వేయగా (కాంట్రాక్టు) వాటిని ఓ చెట్ల వ్యాపారి తీసుకున్నారు. మంగళవారం చెట్లు కట్ చేసేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే ఆ భవనాలలో నివాసం ఉంటున్న ప్రజలకు ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా చెట్లు నరకటంతో స్థానికంగా ఉంటున్న 108 అంబులెన్సు భవనం మీద చెట్టు పడటంతో రూమ్ అంత ధ్వంసం అయింది. అందులో మందులు సామగ్రి, అలాగే వంట సామాన్లు ధ్వంసం అయ్యాయి. ప్రస్తుతం అంబులెన్సు సిబ్బంది ఎక్కడ ఉండాలో ప్రశార్ధకంగా ఉందని అధికారులు షెల్టర్ ఏర్పాటు చేయాలని విన్నవిస్తున్నారు. చెట్ల వ్యాపారి నిర్లక్ష్యం కారణంగా ఘోర ప్రమాదము జరిగిందని వాపోతున్నారు. అలాగే కింద వరుసలో గల మరో ఇల్లుపై కొమ్మలు పడి రేకులు విరిగిందని, అంబులెన్సు పైలెట్ రమణ ఆవేదన వక్తం చేసారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-యలమంచిలి: ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఫస్ట్ ఇయర్ పరీక్షలు నిర్వహిస్తారు. యలమంచిలిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొక్కిరాపల్లి గురుకుల కళాశాలలలో బుధవారం 835మంది విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్ష రాయనున్నారు. ఈ నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నిర్దేశంచిన సమయం కంటే కనీసం గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని సూచిం చారు. కేంద్రాల్లో తాగునీరు, ప్రథమ చికిత్స కోసం ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ పరీక్ష ఉంటుంది. పరీక్షా కేంద్రాలను నో ఫోన్‌జోన్లుగా ప్రకటించారు. 16వ తేదీ నుంచి సెకెండ్ ఇయర్ పరీక్షలు జరు గుతాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 512,కొక్కి రాపల్లి గురుకుల కళాశాలలో 371 మంది జనరల్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్‌లు తెలియజేశారు.

ఘనంగా శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర



విశాలాంధ్ర - మధురవాడ: స్థానిక దాక్‌యార్డ్ కాలనీలో ఉన్న శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవం సోమవారం రాత్రి అమ్మవారి ఆలయంలో దీపారాధనతో ప్రారంభమై మంగళవారం ఉదయం నాలుగు గంటల నుండి ప్రత్యేక పూజలు, సర్వదర్శనం ఘనంగా జరిగాయి. మహావిశాఖ ఏడవ వార్డు పరిధిలో డాక్‌యార్డ్ కాలనీలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు కమిటీ సభ్యులు మాట్లాడుతూ మార్చి 12వ తేదీన తోలేళ్లతో ప్రారం భమయి 14వ తారీకు ప్రధానోత్సవంతో ముగిసాయని, బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జాతర మహోత్సవం సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిచారు. ఈ కార్యక్రమాలలో ఏడవ వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిల్ల వెంకట్రావు, పిల్ల నర్సింగ్ రావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు, మధురవాడ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

బాలుడికి అరుదైన వ్యాధి: సాయం కోరుతున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర - విఆర్.పురం: మండల కేంద్రం రేఖ పల్లి గ్రామానికి చెందిన కరుణాకర్ దంపతుల కుమారుడు ప్రశస్తరత్నంకు చిన్నతనంలోనే మెదడు సంబంధిత వ్యాధి సోకింది. రెండుసార్లు ఆపరేషన్లు చేశారు. అప్పటి నుంచి ప్రతి రోజు మందులు వాడటం తప్పని పరిస్థితి. పదేళ్ల లోపే రెండు సార్లు మెదడు సంబంధిత ఆపరేషన్లు జరగడంతో ఫిట్స్ వచ్చాయి. ఇది చాలదన్నట్లు ఇప్పుడు చర్మ సంబంధిత వ్యాధి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. దురద రావడం, పట్టుకున్న చోటల్లా చర్మం ఊడిపోయి రక్తసిక్తంగా మారుతుంది. ప్రశస్థరత్నం తండ్రి అటవీ శాఖలో చిరుద్యోగి. ప్రశస్థరత్నంకు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని ప్రముఖ ఆసుపత్రుల్లో వైద్యం చేయించినా ఫలితం లేకపోయింది. తమిళనాడు రాయవెలూరు వెళ్లి అక్కడ కూడా వైద్యం చేయించారు. ఫిట్స్‌తో ఇబ్బందులు పడుతున్నాడనుకుంటే గడచిన ఐదు నెలల నుంచి తీవ్రమైన జ్వరం, కామెర్లు, దగ్గు, నోటిపూత మొదలయ్యాయి. చర్మం దురద రావడం ఆ తర్వాత చర్మం ఊడిపోయి లోపల కండరాలు బయటకు కనిపించడం నిరంతరం రక్తస్రావం కావడం జరుగుతుంది. ముఖం, ఛాతీ, వీపు భాగంలో చర్మం పూర్తిగా ఊడిపోయి తమ బాబుకు ఏం జరుగుతుందో తెలియక తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఏ ఆసుపత్రిలోను వైద్యం కాదు కదా కనీసం చేర్చుకోవడం లేదు. నిరంతరాయంగా మందులు వాడుతుండడంతో "స్టీఫెన్ జాన్సన్ సిండ్రోమ్" అనే వ్యాధి సోకిందని చర్మ వైద్యులు తెలిపారు. అది కూడా పూర్తిగా ధృవీకరించడం లేదు. బాలుని పరిస్థితి దయనీయంగా ఉంది ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రశస్థరత్నానికి వైద్య సాయం అందించి ఆదుకోవాలని ఆ కుటుంబం కన్నీటి పర్యంతమయ్యింది. ప్రస్తుతం బోనకల్ లోని మేఘశ్రీ ఆసుపత్రిలో వైద్య సాయం పొందుతున్నాడు. రత్నం పరిస్థితి తెలుసుకున్న మేఘశ్రీ ఆసుపత్రి వైద్యులు టి.పవన్ కుమార్ సహృదయంతో ఆయనకు వైద్య సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఇతనికి వైద్యం అందించడం చాలా ఖరీదైందని ఇప్పటికే ఆ కుటుంబం ఈ బాలుని వైద్య సేవలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసి అప్పుల పాలైంది. దాతలు మానవతా దృక్పథంతో సాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సెల్ 9440326777కు ఫోన్ చేసి సాయం అందించాలని కోరుతున్నారు.

పక్కా ప్రణాళికలతో ఇంటర్ పరీక్షలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఈ నెల 15 బుధవారం నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు త్వరగా బయలుదేరి సమయానికి ముందే పరీక్షా కేంద్రంకు చేరుకొని జిల్లాకు మంచి పేరు తెచ్చేలా, బాగాచదవి ప్రరీక్షలు వ్రాయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అన్నారు. పక్కా ప్రణాళికలతో పరీక్షలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, జిరాక్స్ సెంటర్ల మూసివేత, చుట్టుపక్కల 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు, త్రాగునీరు వంటివి ఏర్పాటు, అవసరమున్న చోట బస్సు సౌకర్యం వంటివి కల్పించామని తెలిపారు. విద్యార్థులు చిన్న పొరపాట్లు కూడా చేయరాదని సూచించారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు లోపలికి అనుమతి ఉండదని, జిల్లాలో పరీక్ష రాసే విద్యార్థులు అందరూ ఈ విషయాన్ని గమనించాలి అని తెలిపారు.

ఒంటి పూట బడులు నిర్వహించాలి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఒంటిపూట బడులు నిర్వహించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించడం సంప్రదాయబద్ధంగా గత అర్థ శతాబ్ద కాలంగా కొనసాగుతుందన్నారు. విద్యార్థుల శ్రేయస్సును పరిగణలోకి తీసుకొని నిర్వహించే విధంగా ప్రభుత్వం ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కౌన్సిలర్లు ఎస్ కన్నయ్య, కే రఘునాథ్, స్థానిక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ నారాయణ, ఎస్ బాలకృష్ణ, జి దుక్కు ఆనంద్, మోహన్, మేఘనాథ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బ్యాలెట్ పేపర్‌ల తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం -విజయనగరం-శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలు - 2023 పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున అన్నారు. మంగళవారం ఉదయం స్వర్ణ భారతి ఇన్డోర్ స్టేడియంలో ఎన్నికల పరిశీలకులు సిద్దార్థ్ జైన్ సమక్షంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీ చేసిన అభ్యర్థులతో పోలింగ్ నమోదుపై సమావేశం నిర్వహించారు. సోమవారం జరిగిన పోలింగ్‌కు సంబంధించి బ్యాలట్ పేపర్ అకౌంట్ ఎన్నికల పరిశీలకులు సిద్దార్థ్ జైన్ సమక్షంలో ర్యాన్డమ్‌గా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా భోగాపురం, గుర్ల , గుమ్మ లక్ష్మీపురం , డెంకాడ , ఎలమంచిలి , ఆశీలుమెట్ట , అక్కయ్యపాలెం , చంద్రంపాలెం , రాంబిల్లి తదితర పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ శాతం పీవో డైరీతో సరిపోల్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ , టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, విజయనగరం ట్రైనీ కలెక్టర్ శ్రీఖర్ ,డిఆర్వో శ్రీనివాస మూర్తి , ఆరు జిల్లాల సహాయ రిటర్నింగ్ అధికారులు , ఆర్డీవోలు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎన్నికలలో టీడీపీ విజయం ఖాయం

విశాలాంధ్ర - చింతపల్లి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయం తథ్యమని ఆ పార్టీ పాడేరు నియోజకవర్గం పరిశీలకుడు రాజమండ్రి నారాయణ అన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం ఆయన మాట్లాడుతూ చింతపల్లిలో 63 శాతానికి పైగా ఓట్లు నమోదు కావడం చిరంజీవిరావు విజయానికి శుభ సూచకం అన్నారు. వైకాపా ప్రభుత్వం పట్ల ఉద్యోగులు, నిరుద్యోగ పట్టభద్రులకు ఉన్న అసహనం తమ పార్టీ అభ్యర్థి విజయానికి కలిసి వస్తుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు, అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి, వెంకటలక్ష్మి మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఖాసిం వలి, దూరి రామకృష్ణ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.